Registered No. HSE/49. [Price : Rs.0-75 Paise

RIGHT TO INFORMATION

సత్యమేవ జయతే

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 7] AMARAVATI, WEDNESDAY, APRIL 4, 2018.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 4th April 2018.

## L. A. BILL No. 7 of 2018

**A BILL TO REPEAL THE ANDHRA PRADESH ALLOPATHIC PRIVATE MEDICAL CARE ESTABLISHMENTS (REGISTRATION AND REGULATION) ACT, 2002, SO AS TO ADOPT THE CLINICAL ESTABLISHMENTS (REGISTRATION AND REGULATION) ACT, 2010.**

Whereas, in pursuance of Clause (1) of Article 252 of the Constitution of India, Parliament enacted the Clinical Establishments (Registration and Regulation) Act, 2010 on the resolutions passed by the Houses of the Legislature of certain States, so as to provide for the registration and regulation of Clinical Establishments with a view to prescribe minimum standards of facilities and services which may be provide by them so that mandate of Article 47 of the Constitution of India in public health may be achieved; **Central Act No. 23 of 2010**

And whereas, there are no uniform regulatory requirements for hospitals, nursing homes, diagnostic centre's etc., in the country. The existing laws do not regulate functioning of private Laboratories, diagnostic center's and systems of medicine other than allopathic. The Central Act is more comprehensive, and includes the members from non allopathic system also. Registration and standards incorporated in Central Act are comprehensive than the provisions of the State Act.

And whereas, it has been considered to adopt the said Central Law in the State of Andhra Pradesh by a resolution passed in that behalf by each Houses of the Legislature of the State as required under Clause (1) of Article 252 of the Constitution of India;

Act No.13 of 2002

And whereas, it has therefore become necessary to repeal the Andhra Pradesh Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) Act, 2002, which is inforce in the State of Andhra Pradesh.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty ninth year of the Republic of India as follows:-

Short Title

1. This Act may be called the Andhra Pradesh Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) Repeal Act, 2018.

Repeal of Act 13 of 2002

2 (1) The Andhra Pradesh Allopathic Private Medical Care Establishments (Registration and regulation) Act. 2002 is hereby repealed.

Act No.I of 1891

(2) On such repeal, the provisions of sections 8 and 18 of the Andhra Pradesh General Clauses Act, 1891 shall apply.

## STATEMENT OF OBTECTS AND REASONS

The Andhra Pradesh Allopathic Private Medical Care Establishments (Registration and Regulation] Act, 2002 (Act 13 of 2002), provides for regulation of all the Private Medical Care Establishments in the State.

Government of India has observed that there are no uniform regulatory requirements for hospitals, nursing homes, diagnostic centers etc., in the country. The existing laws do not regulate functioning of private laboratories, diagnostic centres and systems of medicine other than allopathic. The Clinical Establishments (Registration and Regulation) Act. 2010 (Central Act No. 23 of 2010) enacted bv Parliament is more comprehensive, and includes the members from non allopathic system also and Registration, and Standards incorporated in Central Act are comprehensive than the provisions of the State Act.

The Government of India therefore, felt that Clinical Establishments should provide minimum standards of facilities and services to the persons so that mandate of Article 47 of the Constitution for improvement of public health may be achieved.

Based on the resolution passed by the houses of the Legislature of the States of Arunachal Pradesh. Himachal Pradesh, Mizoram and Sikkim, as required under clause (1) of Article 252 of the Constitution of India, the Parliament enacted the Clinical Establishments (Registration and Regulation) Act, 2010 (Central Act No. 23 of 2010).

The Provisions of section 56 of the said Act is extract hereunder,-

"56. (1) the provisions of this Act shall not apply to the States in which the enactments specified in the Schedule are applicable:

Provided that the States in which the enactments referred to in sub-section(l) are applicable, and such States subsequent to the commencement of this Act, adopts this Act under clause (1) of Article 252 of the Constitution, the provisions of this Act shall, subsequent to such adoption, apply in that State.

(2) the Central Government may, as and when consider necessary, by notification amend the Schedule".

The State Government have therefore, decided to repeal the Andhra Pradesh Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) Act, 2002 (Act 13 of 2002), by adopting the Clinical Establishments (Registration and Regulation) Act, 2010 (Central Act No. 23 of 2010), in accordance with clause (2) of Article 252 of the Constitution of India, so as to provide medical care and treatment necessary to stabilize any individual who comes or is brought to the clinical establishments in an emergency medical condition, particularly women who come for deliveries and accident cases.

Accordingly, it has been decided to repeal the Andhra Pradesh Allopathic Private Medical Care Establishments(Registration and Regulation) Act, 2002 (Act 13 of 2002).

This Bill seeks to give effect to the above decision.

**N. CHANDRABABU NAIDU**
CHIEF MINISTER

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY.**

The Andhra Pradesh Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) Repeal Bill, 2018. after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**N. CHANDRABABU NAIDU**
CHIEF MINISTER

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2018, ఏప్రిల్, 4వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2018 లోని 7వ శాసనసభ బిల్లు

చికిత్సాపరమైన సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, **2010**ను అవలంభించుటకు వీలుగా ఆంధ్రప్రదేశ్ అలోపతి ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, **2002**ను రద్దుచేయుటకైన బిల్లు. **2010లోని 23వ కేంద్ర చట్టము.**

చికిత్సాపరమైన సంస్థలచే అందించబడు సౌకర్యములు, సేవల కనీస ప్రమాణములను విహితపరచవలెనను ఉద్దేశముతో వాటిని రిజిస్ట్రీకరించుట మరియు క్రమబద్ధీకరించుటకై నిబంధించుటకు వీలుగాను తద్వారా ప్రజారోగ్య విషయంలో భారత సంవిధానము యొక్క 47వ అనుచ్ఛేదమును తప్పనిసరిగా అమలుచేయుటకు వీలుగాను, కొన్ని రాష్ట్రముల శాసనమండలుల సదనములన్నింటిచే చేయబడిన తీర్మానములపై భారత సంవిధానము యొక్క 252వ అనుచ్ఛేదపు ఖండము (1)ని పురస్కరించుకొని, పార్లమెంటు చికిత్సాపరమైన సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2010ని చేసినందుననూ;

మరియు దేశంలోని ఆసుపత్రులు, నర్సింగు హోంలు, రోగనిర్ధారణ (డయాగ్నోస్టిక్) సెంటర్ల వంటి వాటికి ఎటువంటి ఏకరీతి క్రమబద్ధీకరణ ఆవశ్యకతలు లేవు. ప్రస్తుతమున్న శాసనములు ప్రైవేటు లేబరేటరీలు, రోగనిర్ధారణ సెంటర్లు మరియు అలోపతి కానట్టి ఇతర వైద్య పద్ధతుల పనితీరును క్రమబద్ధం చేయలేకపోతున్నవి. కేంద్రచట్టము మరింత సమగ్రంగా ఉండి మరియు అలోపతి కానట్టి వాటి నుండి కూడా సభ్యులను చేర్చింది. కేంద్ర చట్టంలో చేర్చబడిన రిజిస్ట్రీకరణ ప్రమాణములు రాష్ట్ర చట్టము యొక్క నిబంధనల కంటే సమగ్రంగా ఉన్నందుననూ;

మరియు భారత సంవిధానము యొక్క 252వ అనుచ్ఛేదపు, ఖండము (1) క్రింద కోరబడిన విధంగా, ఈ సందర్భంలో రాష్ట్ర శాసనమండలి ఉభయసదనములు ఆమోదించిన తీర్మానం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో సదరు కేంద్ర శాసనమును అవలంభించవలెనని భావించినందుననూ;

మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలులో ఉన్న ఆంధ్రప్రదేశ్ అలోపతి ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2002ను రద్దు చేయవలసిన ఆవశ్యకత ఏర్పడినందుననూ; **2002లోని 13వ చట్టము.**

భారత ప్రజారాజ్యపు అరవై తొమ్మిదవ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధంగా శాసనం చేసింది:-

సంగ్రహనామము. 1. ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ అలోపతి ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) రద్దు చట్టము, 2018 అని పేర్కొనవచ్చును.

2002లోని 13వ చట్టమును రద్దు చేయుట. 2. (1) ఆంధ్రప్రదేశ్ అలోపతి ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2002 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

1891లోని 1వ చట్టము. (2) సదరు చట్టము ఆవిధముగా రద్దు చేయబడిన మీదట, ఆంధ్రప్రదేశ్ సాధారణ ఖండముల చట్టము, 1891లోని 8వ మరియు 18వ పరిచ్ఛేదముల నిబంధనలు వర్తించును.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ అలోపతి ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2002 (2002 లోని 13వ చట్టము), రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల క్రమబద్ధీకరణను నిబంధిస్తోంది.

దేశంలోని ఆసుపత్రులు, నర్సింగుహోంలు, రోగనిర్ధారణ (డయాగ్నోస్టిక్) సెంటర్లు వంటి వాటికి ఎటువంటి ఏకరీతి క్రమబద్ధీకరణ ఆవశ్యకతలు లేవని భారత ప్రభుత్వం అభిప్రాయపడింది. ప్రస్తుతమున్న శాసనములు ప్రైవేటు లేబరేటరీలు, రోగనిర్ధారణ సెంటర్లు మరియు అలోపతి కానట్టి ఇతర వైద్య పద్ధతుల పనితీరును క్రమబద్ధం చేయలేక పోతున్నవి. పార్లమెంటుచే శాసనం చేయబడిన చికిత్సాపరమైన సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2010 (2010లోని 23వ కేంద్ర చట్టము) మరింత సమగ్రంగా ఉండి మరియు అలోపతి కానట్టి వాటినుండి కూడా సభ్యులను చేర్చింది కేంద్ర చట్టములో చేర్చబడిన రిజిస్ట్రీకరణ, ప్రమాణములు రాష్ట్రచట్టము యొక్క నిబంధనల కంటే సమగ్రంగా వున్నాయి.

అందువల్ల చికిత్సాపరమైన సంస్థలచే వ్యక్తులకు అందించబడు సౌకర్యములు, సేవల కనీస ప్రమాణములను సమకూర్చవలెనని తద్వారా ప్రజారోగ్యమును మెరుగుపరచుటకై సంవిధానము యొక్క 47వ అనుచ్ఛేదమును తప్పనిసరిగా అమలుచేయుట ఆవశ్యకమని భారత ప్రభుత్వం భావించింది.

భారత సంవిధానము యొక్క 252వ అనుచ్ఛేదపు ఖండము (1) క్రింద కోరబడిన విధంగా అరుణాచల్‌ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, మిజోరామ్ మరియు సిక్కిం రాష్ట్రముల శాసనమండలుల సదనములచే చేయబడిన తీర్మానముల ఆధారంగా, పార్లమెంటు చికిత్సాపరమైన సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2010 (2010లోని 23వ కేంద్ర చట్టము)ను చేసింది.

సదరు చట్టములోని 56వ పరిచ్ఛేదపు నిబంధనలు ఈ క్రింద ఉదహరించడమైనది,-

"56.(1) అనుసూచిలో నిర్దిష్టపరచబడిన శాసనములు వర్తించు రాష్ట్రములకు ఈ చట్టము యొక్క నిబంధనలు వర్తించవు:

అయితే, ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన శాసనములు వర్తించు రాష్ట్రములు, ఈ చట్టపు ప్రారంభానంతరము సంవిధానపు 252వ అనుచ్ఛేదపు ఖండము (1) క్రింద అట్టి రాష్ట్రములు ఈ చట్టమును అవలంభించినపుడు, తదుపరి ఆ రాష్ట్రములలో ఈ చట్టపు నిబంధనలు వర్తించవలెను.

(2) కేంద్ర ప్రభుత్వము, ఎప్పుడైననూ అవసరమని భావించినపుడు, అధిసూచన ద్వారా అనుసూచిని సవరించవచ్చును.".

అందువల్ల, రాష్ట్రప్రభుత్వము అత్యవసర వైద్య పరిస్థితిలో చికిత్సాపరమైన సంస్థలకు వచ్చు లేదా తీసుకొని రాబడిన ఎవరేని వ్యక్తి, ముఖ్యంగా ప్రసవములు, ప్రమాద కేసులకు సంబంధించి వచ్చు మహిళలకు అవసరమైన వైద్య సంరక్షణ, చికిత్సను అందించుటకు వీలుగా భారత సంవిధానము యొక్క 252వ అనుచ్ఛేదపు ఖండము (2) ప్రకారం, చికిత్సాపరమైన సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2010 (2010లోని 23వ కేంద్ర చట్టము)ను అవలంభించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ అలోపతి ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2002 (2002 లోని 13వ చట్టము)ను రద్దు చేయవలెనని నిర్ణయించింది.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ అలోపతి ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2002 (2002 లోని 13వ చట్టము)ను రద్దు చేయవలెనని నిర్ణయించడమైనది.

ఈ బిల్లు పై నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశించబడినది.

నారా చంద్రబాబు నాయుడు,

ముఖ్యమంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ అలోపతి ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) రద్దు బిల్లు, 2018ను రాష్ట్ర శాసన మండలి యొక్క ఉభయసదనములు ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానము యొక్క 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

నారా చంద్రబాబు నాయుడు,
ముఖ్యమంత్రి.

ఎమ్. విజయ రాజు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

---- x ----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.